# Telephone conversation between Prime Minister and H.E. Filipe Jacinto Nyusi, President of Mozambique

June 03, 2020

# మొజాంబిక్ అధ్యక్షుడు గౌరవనీయ ఫిలిపే జసింటో న్యూసి మరియు ప్రధాన మంత్రి మధ్య టెలిఫోన్ సంభాషణ

జూన్ 03, 2020

మోజాంబిక్ అధ్యక్షుడు గౌరవనీయ ఫిలిపే జసింటో న్యూసితో ప్రధాన మంత్రి నేడు ఫోన్‌లో మాట్లాడారు.

కోవిడ్-19 మహమ్మారి కల్లోలం కొనసాగుతుండటం వల్ల ఉభయ దేశాల్లో నెలకొన్న సవాళ్ల గురించి ఇరు నేతలు చర్చించారు. ఈ ఆరోగ్య సంక్షోభం నేపథ్యంలో దీన్ని ఎదుర్కొనేందుకు మొజాంబిక్ చేస్తున్న ప్రయత్నాలకు, అత్యవసర ఔషధాలు, పరికరాలు సహా అన్నిరకాలుగా సహకారం అందించే విషయంలో భారత్ సంసిద్ధతను ప్రధాన మంత్రి వ్యక్తపరిచారు. ఆరోగ్య సంరక్షణ మరియు ఔషధ సరఫరాల రంగంలో ఇరు దేశాల మధ్య ఆత్మీయ సహకారం పట్ల అధ్యక్షుడు న్యూసి ప్రశంసలు కురిపించారు.

మొజాంబిక్‌లో భారత్ పెట్టుబడులు మరియు అభివృద్ధి ప్రాజెక్టులు సహా ఇతరత్రా ప్రధాన అంశాలపై ఇరు నేతలు చర్చించారు. ఆఫ్రికాతో భారత్ భాగస్వామ్యం మొత్తంలో మొజాంబిక్‌ను ఒక మూల స్థంభంగా గుర్తిస్తున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మొజాంబిక్‌లోని బొగ్గు మరియు సహజవాయువు రంగాల్లో భారతీయ కంపెనీలు భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

రక్షణ మరియు భద్రత రంగాల్లో ద్వైపాక్షిక సహకారం వృద్ధి చెందుతుండటంపై నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. మొజాంబిక్ ఉత్తర ప్రాంతంలో ఉగ్రవాద సంఘటనల గురించి అధ్యక్షుడు న్యూసీ వ్యక్తం చేసిన ఆందోళనలను ప్రధాన మంత్రి ఈ సందర్భంగా తెలియజేస్తూ, మొంజాబిక్ పోలీసులు మరియు భద్రతా దళాల సామర్థ్యాలను పెంచడం సహా సాధ్యమైన సహాయ సహకారాలన్నీ అందిస్తామని చెప్పారు.

మొజాంబిక్‌లోని భారతీయులు అలాగే భారతీయ సంతతికి చెందిన ప్రజల రక్షణ మరియు భద్రత కోసం మొజాంబిక్ అధికారులు చేస్తున్న ప్రయత్నాలకు గాను ప్రధాన మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

మహమ్మారి కారణంగా ప్రస్తుతం విపత్కర పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మరింత సహకారం మరియు మద్దతుకు వీలున్న మార్గాలను అన్వేషించేందుకు ఉభయ దేశాల అధికారులు కలిసిమెలిసి మెలగాలని ఇరు నేతలు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 03, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.